## కార్తీక మాసం మొదటి ఆదివారం రోజున

# కొత్తూరులో విశేష పూజలు..!

**-దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు.**

**ఆలయ ప్రధాన అర్చకులు కంప మల్ల సురేష్ శర్మ -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**పాణ్యం. ఎస్.కొత్తూరు అక్టోబర్ 26.**
పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మాసాల్లోకెల్లా ఉత్తమైన మాసం కార్తీక మాసం. ఆధ్యాత్మికంగా దివ్యమైన కార్తీక మాసము స్నానములకు, వివిద వ్రతములకు శుభప్రదమైనది. సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసంలో శివ కేశవులను పుజిస్తారు. సూర్యోదయానికి ముందే బ్రహ్మ మూహుర్తంలో అభ్యంగన స్నానమాచరించి ఈ నెలలో వెలిగించే దీపం శుభకరం అని అన్నారు. కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లను ఏర్పాటు చేశారు, మరియు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే



భక్తుల కోసం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గత రెండు సంవత్సరాల నుండి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ, ఈవో రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.